# చేనేతలకు.. స్వర్ణయుగం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

తీసుకుంటున్నామన్నారు. పారిశ్రామిక వాడకు ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కూడా ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు బ్రాండ్ వస్త్రాలకు మా సహకారం ఉంటుందని తెలిపారు. రిలయన్స్ కంపెనీ వారు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు.. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత లను ఆర్థికంగా బలపరచాలనే ఉద్దేశంతో ఇలాంటి పార్కు లను ఏర్పాటు చేశారన్నారు... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఉండాలి అనే ఒక విజన్ తో ముఖ్యమంత్రి డైరెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు.. మన జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో భూమిని గుర్తించడం జరిగిందన్నారు... అందులో భాగంగా నిన్న ఓర్వకల్లులో గుట్టపాడు ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ను ప్రారంభోత్సవం చేశామన్నారు.. ఈరోజు రెండవ పార్క్ ను ఇక్కడ భూమి పూజ చేసుకుంటున్నామ న్నారు. మన జిల్లాలో 14 వీవర్స్ సొసైటీస్ ఉన్నాయి కానీ, 3 వీవర్స్ సొసైటీస్ మాత్రమే ఆక్టివ్ గా ఉన్నాయన్నారు... మిగిలిన సొసైటీస్ కూడా ఆక్టివ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.. ఎమ్మిగనూరు ఎంఎల్ఏ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలో వచ్చిన 11 నెలల లోపే టెక్స్టైల్ పార్క్ కు శంకుస్థాపన చేసే కార్యక్రమం చేయడం సంతోషమన్నారు..గత ప్రభుత్వ హయాంలో వేల మందికి ఉపయోగపడే టెక్స్టైల్ పార్క్ స్థలంలో వందల మందికి పట్టాలు ఇచ్చి ఉపయోగం లేని పరిస్థితిని తెచ్చిందన్నారు.. ప్రస్తుతం 77 ఎకరాలు టెక్స్టైల్ పార్క్ కి కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా 20 నుంచి 25 ఎకరాలు కేవలం హ్యాండ్లూమ్ వీవర్స్ కే ఒక ప్రత్యేకమైన క్లస్టర్ ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు.. ఎమ్మిగనూరు చేనేత మగ్గాల మీద గుంత మగ్గాల మీద ఉన్న అందరికి కూడా కొత్త మగ్గాలిచ్చి లేటెస్ట్ మగ్గాల తో ఈ ప్రాంతంలో బ్రహ్మాండంగా పని చేసుకునే విధంగా చేనేత టెక్స్టైల్ పార్కు ను చేనేత కళాకారులకు ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ... సంవత్సరం గడవ క ముందే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీర్వాదంతో ఎం ఎస్ ఎం ఇ టెక్స్టైల్ పార్కును ప్రారంభించుకుంటున్నాం అని తెలిపారు. అంతరిస్తున్న చేనేతకు జీవం పోసి చేనేత కళాకారుల కు జీవనోపాధి కల్పించడమే ఈ కూటమి ప్రభుత్వం ఉద్దేశమని , కూటమి ప్రభుత్వం చేనేతను బ్రతికిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, ఆలూరు ఇంచార్జి వీరభద్ర గౌడ్, మంత్రాలయం ఇంచార్జి రాఘవేంద్ర, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డిసిఎమ్ఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, ఏపీఐఐసి చీఫ్ ఇంజనీర్ ప్రసాద్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, హ్యాండ్లూమ్ ఏడి నాగరాజ రావు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోలుకోలేక యువకుడు మృతి



**చాగలమర్రి, మే 6, ప్రభాతవార్త**

మండలంలోని నగళ్లపాడు గ్రామ సమీపంలో 40వ జాతీయరహదారిపపై హైదరాబాదు నుంచి కడపకు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తూ డీవైడరును ఢీకొని రహదారి అటుప్రక్కగా వెళు_్తన్న కారును ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 5మంది తీవ్రంగా గాయపడ్డారు.వారిలో హైదరాబాద్ కాళిమందిర్ బండ్లగుండ్లజాగీర్ ప్రాంతానికి చెందిన వీరేన్(17) అనే యువకుడు నంద్యాల ఉదయానంద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతిచెందారు.చాగలమర్రి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్‌షాక్‌తో.. ఇద్దరు యువకులు మృతి

**(మొదటి పేజీ తరువాయి ) :**

ఫిర్యాదు మేరకు నరసయ్యశెట్టి, విశ్వనాథశెట్టి, ఏఈ నరసన్న, లైన్‌మెన్ బద్రిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్‌కుమార్ విలేకరులకు తెలిపారు.

**– ఈ విషయంపై ఆర్యసంఘం మేనేజ్‌మెంట్‌ను వివరణ కోరగా,** ఉరుకుంద గ్రామానికి చెందిన వీరేష్ అనే వ్యక్తికి రెండు సంవత్సరాల లీజుకు ఇవ్వడం జరిగిందని, మేనేజ్‌మెంట్‌కు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన వ్యక్తి కూడా అనారోగ్య కారణాల వల్ల చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లో ఉన్నాడని, త్వరలోనే గ్రామానికి వస్తారని, బాధితా కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని చెప్పారు. బాధితా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# కొత్తి మీర ధరకు రెక్కలు

**– మడి ధర రూ.1200**

**గోనెగండ్ల,మే,6,ప్రభాతవార్త :** కొత్తిమీర ధర ఆకాశాన్ని చూపుతుంది. ఒక్కసారిగా రెండు రోజుల నుంచి కొత్తిమీర మడి ధర రూ1000,నుంచి రూ.1200 వరకు పలుకుతుంది.దీంతో కొత్తిమీర పంటను సాగు చేసిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఒక్కసారిగా ధర ఆమాంతంగా పెరగడంతో వ్యాపారులు సైతం ఉల్లిక్కి పడాల్సిన పరస్థితి ఏర్పడింది.ఎండలు మండుతుండటం బోర్లు,బావుల దగ్గర నీరు ఎండిపోవడం,పెళ్లిళ్ల సీజన్ కావడంతో కొత్తిమీర ధర పెరిగింది. గోనెగండ్ల మండలంలో ప్రస్తుతం బావులు,బోర్ల దగ్గర దాదాపు 1500 ఎకరాలలో కొత్తిమీర పంటను సాగు చేశారు.అయితే మండటెండలకు దాదాపు 500 ఎకరాలలో కొత్తిమీర పంట ఎండిపోయింది.మీగతా వేయ్యి ఎకరాలలో పంట పాగు అయింది.ఏదిఏమైన ప్రస్తుతం కొత్తిమీర పంట సాగు చేసుకున్న రైతులు మాత్రం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కౌతాళం ఖాదర్‌లింగస్వామి ఉరుసుకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

**– మంత్రాలయం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేసిన ధర్మకర్త**

**కౌతాళం, మే06, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన కౌతాళంలో వెలిసిన జగద్గురు ఖాదర్‌లింగస్వామి 321వ ఉరుసు ఉత్సవం ఈనెల 9వ తేదీన ప్రారంభమై 13వ తేదీ వరకు ఘనంగా జరుగుతుందని ధర్మకర్త సయ్యద్‌మున్నాబాషా తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉరుసు వేడుకల్లో పాల్గొనాలని కోరారు. 10న గంధం, 11న ఉరుసు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి శిష్యరిక బృందం ఉన్నారు.

# ఆర్‌టీసీ బస్సు రేడియేటర్ నుంచి పొగలు

**– నిలిచిపోయిన బస్సు.. – ఆదోళనలో ప్రయాణికులు**

**గోనెగండ్ల,మే,6,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్ల బస్టాండ్ నందు కర్నూలు2 డిపోకు చెందిన బస్సులోని రేడియేటర్ విపరీతమై వెడెక్కడంతో బస్సులో నుంచి పొగలు రావడంతో ప్రయాణికులు భయాందోళలనకు గురుయ్యారు.దీన్ని గుర్తించిన డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలిపివేసి ప్రమాదం నుంచి తప్పించాడు.మంగళవారం మధ్యహ్నం కర్నూలు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కర్నూలు నుంచి ఆదోని కి బయలు దేరింది. బస్సులో ప్రయాణికుల రద్దు ఎక్కువగా ఉంది.అయితే గోనెగండ్ల బస్టాండ్‌కు చేరుకోగానే డ్రైవర్ పక్కనే ఉన్న ఇంజన్ బానెట్ నుంచి పెద్దగా పొగలు రావడంతో ప్రయాణికులు భయాందోళలనకు గురయ్యారు.ప్రమాదాన్ని వెంటనే గుర్తించిన డ్రైవర్ బస్సు ఇంజన్ వెంటనే ఆపివేశాడు.రేడియేటర్ వేడిక్కిందని గ్రహించి అక్కడ పక్కటే ఉన్న హోటల్ నుంచి బకెట్‌లో నీటిని తీసుకువచ్చి రేడియేటర్ ను చల్ల పరిచేందుకు ప్రయత్నించారు.ఇక బస్సు కండెక్టర్ ప్రయాణికులను వేరే బస్సుకు వెక్కించారు.డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలిపివేయడంతో ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు.

# బాలికలు రుతు క్రమంలో పరిశుభ్రత పాటించాలి



**ఆళ్లగడ్డ, మే 6, ప్రభాతవార్త:** 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికలు రుతు క్రమంలో పరిశు భ్రత పాటించాలని అంగన్‌వాడీ సూపర్వైజర్ దస్తగిరమ్మ తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ అర్బన్ పరిధిలోని 39వ, 12వ అంగన్‌వాడీ కేంద్రంలలో కిషోర వికాశం వేసవి శిక్షణలో భాగంగా 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్య క్రమానికి అంగన్‌వాడీ సూపర్వైజర్ దస్తగిరమ్మ హాజరయి బాలికలకు రుతు క్రమంలో పరిశుభ్రత, లైంగిక విద్యపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వేనమ్మ, పొదుపు ఆర్పీలు లక్ష్మీదేవి, ఆశలు, కిషోర బాలికలు, వారి తల్లులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**పాములపాడు (రూరల్), మే 6, ప్రభాతవార్త:**



పాములపాడు మండలం కృష్ణారావు పేట గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో లోకేష్‌రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల మేరకు పాములపాడు గ్రామానికి చెందిన లోకేష్‌రెడ్డి మోటార్‌సైకిల్‌పై నందికోట్కూరు వెళ్తున్న క్రమంలో కృష్ణారావు పేట గ్రామం వద్ద టీప్పర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగ లోకేష్‌రెడ్డికి చికిత్సనిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# బ్రహ్మంగారి కాలజ్ఞానం ప్రపంచానికి ఆదర్శం

**–బ్రహ్మానందాచారి**

**బనగానపల్లె, మే 6, ప్రభాతవార్త:**



మండలంలోని పలుకూరు గ్రామంలో శ్రీజేకెఆర్ సంక్షేమ అధ్యక్షుడు శ్రీజెఎస్ఎస్ బ్రహ్మానందాచారి ఆద్వర్యంలో బ్రహ్మం గారి ఆరాధనోత్సవాలు పురస్కరించుకొని బ్రహ్మంగారి కాలజ్ఞాన విశిష్టతపై తదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా బ్రహ్మంగారి చిత్రపటానికి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా బ్రహ్మానందాచారి మాట్లాడుతూ బ్రహ్మంగారి కాలజ్ఞానం ప్రపంచానికి ఆదర్శమని భూత భవిష్యత్తు వర్తమానం తెలియజేసిన దేవాది దేవుడు వీరబ్రహ్మేంద్రస్వామి అని అలాగే బనగానపల్లెలోని తెలియజేసిన దేవాది దేవుడు వీరబ్రహ్మేంద్రస్వామి అని తెలిపారు.అలాగే బనగానపల్లెలోని రవ్వలకొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని బ్రహ్మంగారి దేవాలయాలకు అధిక నిధులు కేటాయించాలన్నారు. ఒక జిల్లాకు గానీ, ఒక యూనివర్శిటికి గానీ, రాష్ట్రానికి గానీ ఆయన పేరు పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బ్రహ్మానందాచారి విజ్ఞప్తి చేశారు. కుల మత బేదాలు పాటించవద్దని, మద్యపానం మంచిది కాదని అందరికి విద్య అందరి సొత్తు అని ఆ రోజుల్లోనే బ్రహ్మంగారు తెలియజేశారని బ్రహ్మంనందాచారి గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో బాల సరస్వతి భజన మండలి అధ్యక్షులు బాల హనుమంతు, ఆర్ జగన్‌మోహన్‌రెడ్డి, వంకం రమణయ్య, కురువ గాలి అన్న గౌడ్, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి బీమా చెక్కు అందజేత

**:-రూ.2 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం :-పాలసీని ఉపయోగించుకోవాలన్న అధికారులు**



**మంత్రాలయం,మే 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన ఎన్.దేవరెడ్డి అనేరైతు అక్టోబర్ 10,2024లో పాముకాటుతో మృతి చెందాడు.మృతి చెందిన రైతు కల్లుదేవకుంట సహకార సంఘంలో సభ్యుడిగా ఉన్నందున రైతుకు జెపి(జనతా పాలసీ) ఇనూ్సరెన్్సను బ్యాంకు అధికారులు చేయించారు.ఇందులో భాగంగా రైతు కుటు ంబాన్ని ఆదుకునే నిమిత్తం ప్రభుత్వం రూ.2 లక్షల జీవితబీమా నగదును మంజూరు చేసింది.ఈ చెక్కును డిసిసిబి అధికారులు మృతి చెందిన రైతు భార్య రామలింగమ్మకు మంగళవారం అందజేశారు.పర్సనల్ ఇంఛార్జ్ రమాదేవి చేతులమీదుగా ఈ చెక్కును అందించారు.కావున సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న రైతులందరూ ఈ పాలసీని చేయించుకోవాలని అధికారులు పేర్కొన్నారు.వీరివెంట మేనేజర్ గోపాల్‌నాయక్,సూపర్‌వైజర్ ఇమ్మానుయేలు,కల్లుదేవకుంట ఇంఛార్జ్ సిఈఓ బావిగడ్డ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఆశాలకు కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలి

**నందికొట్కూరు,మే 6,ప్రభాతవార్త:**



ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ,.26వేలు చెల్లించాలని, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని ప్రభుత్వ నియామకాలు చేపట్టాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలిని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకై ఈ నెల 20న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.. మంగళవారం పట్టణ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్.గాయత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నజిమున్నిసా మాట్లాడుతు కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని తదితర సమస్యల సాధనకై చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రంగమ్మ, దేవమ్మ, సావిత్రి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టి కార్పరేషన్ రుణాలను మంజూరు చేయండి

**–ఎఐబిఎస్ఎస్ రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె.బాలునాయక్**

**నంద్యాల, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి**



పేదల అభివృద్ధి దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఎస్‌టి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కె.బాలునాయక్ అన్నారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని బిసి కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్లకు నిధులు మంజూరుచేశారన్నారు. ఎస్‌టి కారొ ్పరేషన్‌కు నిధులు మంజూరుచేసి గిరిజనులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పేదలకు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో మైదాన ప్రాంతంలో అనేకమంది గిరిజనులు, డిగ్రీలు చేసినప్పటికి ఉద్యోగాలు రాక వయోపరిమితి దాటిపోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాంటి వారిని గురి_ంచి ప్రభుత్వం రుణాలు అందించాలన్నారు. వ్యవసాయంపై ఆధారపడి ఉన్న గిరిజన రైతులకు సబ్సిడీనిధులతో ఆదుకోవాలని రైతులకు కావల్సిన పనిముట్లు అందించి వారి అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు

**– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిద్యాల,మే 6,ప్రభాతవార్త :** గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో మంగళవారం వేసవి పునశ్చరణ కార్యక్రమము నిర్వహించారు. విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికి వచ్చితమ జ్ఞానాన్ని పెంచుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. విద్యార్థులు కథల పుస్తకాలను చదువుకొన్నారు. అనంతరం కలర్స్ పేపర్సతో డిజైన్సతయారు చేయడం జరిగింది. దీని వలన విద్యార్ధులకు ఆలోచనా శక్తిపెరుగును అని గ్రంథాలయ అధికారిణి అన్నారు. ఎం.ఊహలత, ఎస్.జ్యోతి , చిన్నారి, కె.మేఘన, కలిసి పూలడిజైన్సతయారు చేసినారు. క్యారమ్స్, క్రికెట్ ఆటలు ఆడుకున్నారు. విద్యార్థులకు చాక్‌లెట్స్‌గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# 7 నుంచి జగద్గురు శ్రీవీరబ్రహ్మం గారి 332వ అరాధనోత్సవాలు



**బనగానపల్లె, మే 6, ప్రభాతవార్త:** కాలజ్ఞాన తత్వవేత్త శ్రీవీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ఈనెల 7 నుంచి 9 వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నేలమఠం ప్రధాన అర్చకస్వామి శ్రీనివాసచారి మంగళవారం శ్రీవీరాట్ పోతులూరు వీరబ్రహే ్మంద్రస్వామి నడయాడిన పుణ్యస్థలిగా బనగానపల్లె ఖ్యాతి కలిగింది. కాలజ్ఞాన తత్వవేత్తగా ప్రసిద్దిగాంచిన శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి 16వ శాతాబ్దంలో తన చిన్నతనంలోనే బనగానపల్లెకు వచ్చి యుక్త వయసు వరక ఇక్కడే గరిమిరెడ్డి అచ్చమాంబ ఇంట పశులకాపరిగా ఉండి రవ్వలకొండపై ఉన్న ఒక గుహలో కూర్చొని ప్రసు_్తతం లోకవ్యాప్తంగా జనబాహుళ్యంలో ఉన్న కాలజ్ఞానం తత్వాలను తాటి ఆకులపై రచించారు. ఆయన నడియాడిన ఈప్రాంతంలో బ్రహ్మం గారు స్వయంగా శివలింగ ప్రతిష్ట చేసిన ఆలయం బనగానపల్లె-నంద్యాల రహదారిలో శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నేలమఠంగా ఆయన నివాసం ఉన్న గరిమిరెడ్డి అచ్చమాంబ గృహం శ్రీఅచ్చమాంబ దేవస్థానంగా కాలజ్ఞానం రచించిన గుహ ఉన్న రవ్వలకొండ ప్రముఖ యాత్రస్థలంగా పేరుగాంచాయి. శ్రీబ్రహ్మం గారు. తాను రచించిన కాలజ్ఞాన తాటి ఆకుపత్రాలు బనగానపల్లెలోని అచ్చమాంబ మఠంలోని ఒక నేలమాళిగలో నిక్షిప్తం చేసి అక్కడ నుండి కడప జిల్లా కందిమల్లయ్యపల్లె చేరుకొని అక్కడే సంసారం జీవితం గడిపి 1693లో సజీవ సమాధి అయ్యారు. ఆయన జీవ సమాధి అయిన వైశాఖశుద్ద దశమి రోజున ఆయన నడియాడిన బనగానపల్లెలో జీవసమాధి చెందిన కందిమల్లయ్యపల్లె బ్రహ్మం గారి దేవస్థానంలో ప్రతియేటా ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. 7న ఆరాధన పల్లకీసేవ, 8న గ్రామోత్సవం, 9న మహానివేదన కార్యక్రమాలు ఉంటాయని మఠం పూజారి శ్రీనివాసచారి తెలిపారు. అదేరోజు రవ్వలకొండ శ్రీవీరాట్ పోతులూరి వీరబ్రహ్మం గారి ఆలయం వద్ద కీ.శే.మాజీ మండల అధ్యక్షులు కాటసాని శివారెడ్డి నిత్యాన్నదాన సత్రంలో భక్తులకు అన్నదాన వితరణ ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు.

# ఆశావర్కర్లకు చీరెలు పంపిణీ

**చాగలమర్రి, మే 6, ప్రభాతవార్త**



చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆశావర్కర్లకు ఆశాడే సందర్భంగా మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని సుమారు 32మంది ఆశావర్కర్లకు రెండు చొప్పున చీరెలను వైద్యాధికారిణి అంజలి పంపిణీచేశార. క్షేత్రస్థాయిలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపే ఆశావర్కర్లు మరింత మెరుగైన సేవలను అందించాలని సూచిచారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ఆస్పరి,మే 6,ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి హామీ పథకం పీడీ వెంకటరమణయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అట్టేకల్లు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి కూలీల మస్టర్లను పరిశీలంచారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు వేసవి కాలం కావడంతో ఎండలు ఎక్కువగా ఉన్నాయని ప్రతి ఒక్క ఉపాది శ్రామికుడు ఉదయం ఆరు గంటలకే పని వద్దకు వచ్చి కొలతల ప్రకారం పనులు ముగించుకొని 10 గంటలకు పూర్తి చేసుకొని వెళ్ళాలన్నార. ఉపాధి శ్రామికులందరు తప్పని సరిగా ప్రధాన మంత్రి సురక్ష యోజన భీమా, ప్రధానన మంత్రి .జీవనజ్యోతి భీమాలను ప్రతి ఒక్క ఉపాధి శ్రామికుడు చేసుకోవలన్నారు. ఏవరి పనులు వారే చేసుకోవాలనాఉ. సాంకేతిక నిపుణులు, క్షేత్రసహాయకులు, మేటీలు సక్రమంగా పనిచేయకుంటే చక్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయుడు ప్రసాద్‌కు ఎస్‌టియు నాయకుల ఘననివాళి

**– అంత్యక్రియల్లో పాలొన్న మాజీ ఎంఎల్‌సి కత్తినరసింహారెడ్డి**



**చాగలమర్రి, మే 6, ప్రభాతవార్త**

ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పోతినేని ప్రసాద్ అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. ఆయన మరణవార్తను తెలుసుకున్న పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ మాజీ ఎంఎల్‌సి కత్తినరసింహారెడ్డి ఎస్‌టియు నాయకులు ప్రసాదు అంతిమయాత్రలో పాల్గొన్న అనంతరం చాగలమర్రి ఎస్‌టియు కార్యాలయంలో ఎస్‌టియుసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి ఐదునిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కత్తినరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రసాదు ఎస్‌టియు సంఘంలో ఉండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు చేశారని కొనియాడారు. ఆయన మృతి ఉపాధ్యాయసంఘానికి తీరనిలోటన్నారు. ఈ అంతిమయాత్రలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్, నంద్యాల జిల్లా ఎస్‌టియు ప్రధానకార్యదర్శి అజాంబేగ్, అధ్యక్షుడు మస్తాన్‌బాష, ,సంఘనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కిశోరబాలికలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి



**చాగలమర్రి, మే 5, ప్రభాతవార్త**

కిశోరబాలికలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని వైద్యులు ఇమ్రాన్ సూచించారు. మంగళవారం చాగలమర్రి పట్టణంలోని 1,16వ అంగన్‌వాడీ కేంద్రాల్లో వేసవి శిక్షణా కార్యక్రమంలో భాగంగా సూపర్‌వైజర్ సుశీల ఆధ్వర్యంలో కిశోరబాలికలు రుతుక్రమం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుతుక్రమం సమయంలో పరిశుభ్రతను కాపాడటం, సరైన ఆహారం తీసుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎంపిహెచ్ఎ వసంతకుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యాలపై ప్రభుత్వాల బాధ్యత

**: డాక్టర్ ఏ.ధనుంజయ వర్దంతి సభలో వక్తల పిలుపు**



**ఆత్మకూరు,మే06,ప్రభాతవార్త:**

ప్రజా ఆరోగ్యం ప్రభుత్వలదే బాధ్యత అని పట్టణంలోని ప్రముఖ వైద్యులు నాగన్న, గౌరీనాద్, రాయుడు, గోవిందరాజులు, అజయ్‌కుమార్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్‌లు అన్నారు. మంగళవారం డాక్టర్ ఏ.ధనుంజయ 19వ వర్దంతి సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కమిటి ఆధ్వర్యంలో ప్రజా ఆరోగ్యం ప్రభుత్వాలదే బాధ్యత అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దనుంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించడం జరిగింది. ప్రముఖ వైద్యులకు దుశ్శాలవ, పూలమాలతో సన్మానించడం జరిగింది. అనంతరం సభలో మాట్లాడుతూ డాక్టర్ ధనుంజయ ప్రజా వైద్యుడు ప్రజలలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తునే ప్రజలకు వైద్య సేవలు అందించేవారన్నారు. సమాజం మార్పుకు ఆయన చేసిన కృషి నేటికి మరవలేనిదన్నారు. ఆయన చేసిన వైద్య సేవలు నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. డాక్టర్ల పట్ల పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నారని వెయ్యి మందికి ఒక డాక్టర్ ఉండాల్సిన పరిస్థితులో 5వేల మందికి ఒక డాక్టర్ ఉన్నారని, వసతులు సరిగ్గా కల్పించేటువంటి పరిస్థితులో ప్రభుత్వాలు లేవన్నారు. క్యూబా దేశ పద్దతుల తరహాలో మనదేశంలో ప్రభుత్వాలు కూడా వైద్యం అభివృద్ధి కొరకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు రణదీర్, రామ్ నాయక్, సురేంద్ర, నాగేశ్వరరావు, మాబాష, స్వాములు, కిరణ్, రాముడు, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా ప్రధాన కాలువకు సబ్ కెనాల్ ఏర్పాటు చేయాలి

**- రైతులకు సాగునీరు అందించాలి.. పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్‌ను కోరిన ప్రజా సంఘాల నాయకులు**



**దేవనకొండ, మే06, ప్రభాతవార్త;** హంద్రీనీవా ప్రధాన కాలువకు సబ్ కెనాల్ ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు, బండపల్లి మాజీ సర్పంచ్ శ్రీరాములు, గుడిమిరాళ్ల తిమ్మప్ప, మాచాపురం వీరన్న, ఏపీ రైతు సంఘం మండల నాయకులు వై.కందప్ప, ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మంగళవారం దేవనకొండకు వచ్చిన పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్‌ను వారు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవా ప్రధాన కాలువకు గుండ్లకొండ దగ్గర సబ్ కెనాల్ ఏర్పాటు చేసి గుండ్లకొండ, కె.వెంకటాపురం, మాదాపురం, గుడిమిరాళ్ల, బంటుపల్లి, బండపల్లి, బేతపల్లి, చెల్లెలచెలిమల, పి.కోటకొడమీదుగా మాచాపురం చెరువుకు నీరు మళ్లించాలన్నారు. మండలంలో హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా దాదాపు 46 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాల్సిన లక్ష్యం ప్రభుత్వంపై ఉందన్ననరు. ఇప్పటివరకు హంద్రీనీవా ద్వారా మండలంలో కొన్ని గ్రామాల రైతులకు మాత్రమే సాగునీరు అందుతుందన్నారు. దాదాపు 75 శాతం గ్రామాల రైతాంగానికి ఇప్పటివరకు హంద్రీనీవా ద్వారా సాగునీరు అందడం లేదన్నారు. ప్రధానంగా హంద్రీనీవా ప్రధాన కాలువకు గుండ్లకొండ దగ్గర సబ్ కెనాల్ ఏర్పాటు చేసి గుడిమిరాళ్ల, కె.వెంకటాపురం, మాచాపురం, బంటుపల్లి తదితర గ్రామాల మీదుగా మాచాపురం చెరువుకు ప్రధాన కాలువ ద్వారా సాగునీరు మళ్లించాలని గతంలో అనేకమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు సురేష్, వెంకటేష్, వీరాంజనేయులు, మాబుహుసేని, చిరంజీవి, ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ రైతులకు సన్మానం

**రుద్రవరం, మే 6, ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆకుకూరలు, కూరగాయలు, వివిధరకాల పండ్ల ఉత్పత్తులను ప్రజలకు అందిస్తూ ప్రజారోగ్యంపై భద్రత కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ రైతులను మంగళవారం రుద్రవరం మండలంలోని నరసాపురం యూనిట్‌లోని హరినగరం గ్రామసభలో సన్మానించారు. హరినగరంలో ప్రజలను చైతన్యం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మహిళాసభ్యులకు, రైతులకు పిఎండిఎస్ లాభాల గురించి తెలియజేశారు. కెపి2025 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చెంచగూడెం పెద్దలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, అంగన్‌వాడీ సిబ్బంది, విఓఏ, విఓబిలు, ప్రకృతి వ్యవసాయసిబ్బంది, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు**

**దేవనకొండ, మే06, ప్రభాతవార్త;** మండలంలోని రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలకు సంబంధించిన శాంపిల్స్ కలెక్షన్ రెండు లేదా మూడు రోజుల్లో పూర్తి చేయాలని రైతుసేవా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. సీసీఆర్‌సీ కార్డులకు సంబంధించి రైతుల యొక్క వివరాలను సేకరించాలన్నారు. అన్నదాత సుఖీభవ వెబ్ లాగిన్స్ అందరికీ పంపడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీలోపు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

## వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన



**గడివేముల, మే06, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొంతమంది ఎంఎల్‌హెచ్‌పీలు ఆరోగ్య కార్యకర్తలపై, సూపర్‌వైజర్‌లు, సిబ్బందిపై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం గడివేముల పీహెచ్‌సీలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకపై ఎంఎల్‌హెచ్‌పీలు ఆరోగ్య కార్యకర్తలపై, సూపర్‌వైజర్‌లు, సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, అగౌరవంగా మాట్లాడడం మానుకోవాలన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ సర్వేశ్వరమ్మ, ఎంపీహెచ్‌ఎస్ మనోహర్, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిహెచ్‌ఓల వ్యాఖ్యలపై నిరసన

**చాగలమర్రి, మే 6, ప్రభాతవార్త**



ఇటీవల ధర్నాలో ఉన్న సిహెచ్‌ఓలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రపరిధిలో విధులు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్లు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలపై చేసిన అనుచితవ్యాఖ్యలకు నిరసనగా చాగలమర్రిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నల్లబ్యాడ్జిలతో మంగళవారం నిరసన వ్యక్తం చేశార. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ధర్నాలో ఉన్న సిహెచ్‌ఓలపై అనుచిత వ్యాఖ్యలు చేయడ తగదన్నారు. తమకు చదువురాదని, జీతాలు దండగ అని, తమ వల్ల ఎటువంటి ఉపయోగం లేదనడం లాంటి అవహేళన చేయడం తగదన్నారు. తాము లేకుండ సిహెచ్‌ఓలకు ఉనిఖే లేదన్నారు. ఈ వ్యాఖ్యలపై సిహెచ్ ఓలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ రమణమ్మ, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద సృషించవచ్చు-యంపిడిఓ

**కోవెలకుంట్ల, మే 6, ప్రబాతవార్త**



స్వచ్ఛబారాల ద్వారా సేకరించిన పొడిచెత్త తడి చెత్త నుండి సంపదనుసృష్టించ వచ్చునని యంపిడిఓ వరప్రసాదరావు, సంజామల యంపిడిఓ సామేల్‌ఉ అన్నారు. మంగళవారము సా ్థనిక చెత్త కేంద్రము సంపదను సృష్టించడము ఎలా అనే అంశంపై రెండుమండలాలసెక్రటరీలకు సర్పంచులకు ఈఓపిర్డి ప్రకాశ్‌నాయకడు అద్యక్షతన అవగాహణ కార్యక్రమము నిర్వహించారు. ఇందులో శిక్షకులు అనిల్‌కుమారు, సంజామల ఈఓపిర్డి రాదికారెడ్డి, వల్లంపాడు సర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి సెక్రటరీలు పాల్గొన్నారు. ఇందులో పొడి తడి చెత్త వల్ల సంపదను సృష్టించి గ్రామ పంచాయితీలకు అదాయం ఎలా సంపాదించాలనే అంశాలపై శిక్షకులు క్లుప్తంగా వివరించారు.

## గర్భవతులను గుర్తించి ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలి




**కర్నూలు హాస్పిటల్, మే 6, ప్రభాతవార్త:** గర్భవతులను త్వరగా గుర్తించి తప్పకుండా 12వారాల్లోపు ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు చేయించి వారికి ఆరోగ్యసేవలు అందించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగప్రసాద్ బాబు అన్నారు. మంగళవారం ఈ తాండ్రపాడు పిహెచ్‌సిలో నిర్వహించిన ఆశా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో మాత శిశు సేవలు బలోపేతం చేయడంలో భాగంగా కిల్కారీ మెసెజ్ విధానం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈవిధానంలో గర్భిణి స్త్రీలకు 4వ నెల నుండి కాన్పు తరువాత ఒక సంవత్సరం వరకు వారానికి ఒకసారి చొప్పున మొత్తం 72 వాయిస్ మెసెజ్ (130 నిమిషాలు)01244451660 నంబర్ నుండి కాల్స్ వచ్యునని తెలిపారు. ఏదైనా కారణం వల్ల గర్భిణి/ తల్లి ఆ వాయిస్ మెసెజ్ వినకపోయినచో తరువాత 14423 నంబర్‌కు కాల్‌చేసి వాయిస్ మెసెజ్ వినడానికి అవకాశముందని తెలిపారు. ప్రతిరోజు ఆశా కార్యకర్త ఈ ఆశా యాప్‌లో అర్హులైన జంట ఐఎఫ్‌ఏ, విటమిన్ ఏ, హెచ్‌బి ఎన్‌సి హెచ్‌బివైసి అన్ని రిపోర్టులు ప్రతి ఒక్క ఆశ సబ్మిట్ చేయవలేను. ఆశాలు ప్రజలకు ఆరోగ్యసేవల గురించి తెలియజేసి అందరిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డా.మంజుషా, డిసిఎం ప్రసాద్, వైద్య ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8న శ్రీవీరసుంకులాపరమేశ్వరీదేవి విగ్రహా మహోత్సవం

**తుగ్గలి, మే 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో నందు వెలసిన శ్రీవీరసుంకులాపరమేశ్వరీదేవి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం ఈ నెల 8వ తేదీన జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. 6వ తేదీ మహాగణపతిపూజ, పుణ్యాహావాచనం, కంకణధారణ, కలశస్థాపన, సాయంకాలం దీక్షాహోమం, జలాధివాసం, 7న గ్రహజపాలు, గణపతి, నవగ్రహా, వాస్తు, సహిత దుర్గాహోమం, ధాన్యాధివాసం, సాయంత్రం గ్రామోత్సవం, హాన్నవనం,శయ్యాదివాసం, 8వ తేదీన ఏకాదశి ఉదయం 8గంటల నుండి 9గంటల లోపు మిధులగ్నం నందు యంత్రస్థాపన, విగ్రహాప్రతిష్ట, గోపురం కలశప్రతిష్ట, బలిహారణ, పూర్ణాహుతి, నివేదన, మంగళహారతి ఉంటుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు పొందాలని గ్రామ పెద్దలు తెలిపారు.

## లేబర్ చట్టాలపై అవగాహన సదస్సు



**ఎమ్మిగనూరు రూరల్ మే 06 ప్రభాత వార్త :** ఎమ్మిగనూరు పట్టణంలోని కోసిగి రోడ్డు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం దగ్గరలో ఉన్న ఇటుకల బట్టి నందు మంగళవారం కార్మిక చట్టలపై అవగాహన కార్యక్రమని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మిగనూరు జూనియర్ సివిల్ జడ్జి కుమారి. పి.హేమ, మాట్లాడుతూ అక్కడ ఉన్న కార్మికులుకు కనీస వేతనం, వసతులు కల్పించాలని తెలిపారు. కార్మికులుకు సంబందించి ఏవైనా సమస్యలు ఉంటే లేబర్ అధికారి వారికి సమాచారం ఇవ్వాలని తెలియచేశారు. మరియు మండల న్యాయ సేవ కమిటీకి సమాచారం ఇవ్వాలని కోరారు. కార్మిక చట్టలనుద్దేశించి పలువురు న్యాయవాదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లేబర్ అధికారి కేశన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీదుల్లా, కోశాధికారి మురళీకృష్ణ, న్యాయవాదులు రామకృష్ణ, లింగమూర్తి, పట్టణ తిళీ కిష్టప్ప నాయక్, కోర్ట్ కానిస్టేబుల్ రామాంజనేయులు, కోర్టు సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గా భూమా



**మిడుతూరు మే 6 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన మిడుతూరు లో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం ఉత్సవ కమిటీ చైర్మన్ గా భూమా కృష్ణమోహనరావు నియమితులయ్యారు. ఈనెల 11వ తేదీ నుండి మిడుతూరు తిరుణాల సంబరాలు ఆరంభం కానున్నాయి. అందులో భాగంగా ఉత్సవ కమిటీ ఎంపిక జరిగింది. ఎంతో పవిత్రమైన శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్గా నన్ను నియమించినందుకు నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, కాతా రాముల రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యేను, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డిలను కలిసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, సత్యమయ్య, దొంతు కృష్ణ మూర్తి, కటకం వెంకటేశ్వర్లు, చాంద్ బాషా, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కిశోరి పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన

**పగిడ్యాల, మే 6, ప్రభాతవార్త**



కిశోరి పిల్లలకు వ్యక్తి గత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం మంగళవారం మండల కేంద్రమైన పగిడ్యాలలోని 3,4,6,7 అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కెవి.సుజాత, ఎడబ్లుడబ్లుఎస్ యం.ప్రభావతి లక్ష్మిదేవి, కె.సునీత, బి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ పిరియడ్ సమయంలో ఏలా ప్యాడ్స్ ఉపయోగించాలి అనే విషయాలను వివరంగా తెలిపారు. గుడ్‌టచ్ బ్యాండ్ టచ్ గురించి వివరించారు. బాల్యవివాహల గురించి బాలికలకు 18యేళ్ల నిండిన అనంతరం పెళ్లిళ్లచేయాలనీ వివరించారు. ఎవరైనా చేసినట్లైతే టోటల్ ఫ్రీనెంబరు 1098 ఫిర్యాదు చేయవచ్చున్నారు. 18సంవత్సరాలు నిండకముందు పెళ్లిళ్లచేసిన యెడల రెండు సంవత్సరాలు జైలు శిక్ష రూ.1లక్షజరిమాన విదిస్తారనీ తెలిపారు.

## భారీగా పెరిగిన శ్రీసుంకులపరమేశ్వరీదేవి ఆలయ ఆదాయం

**-ఇప్పుడైన అలయ అభివృద్ధికి కృషిచేయాలి భక్తులు**



**నందికొట్కూరు, మే 6, ప్రభాతవార్త:** పట్టణంలో వెలసిన శ్రీసుంకులాపరమేశ్వరీదేవి ఆలయ ఆదాయం భారీగా పెరగడంతో ఆలయ సలహా కమిటీ నాయకులు, భక్తులు హార్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఆలయ కార్యనిర్వహణాధికారి సాయికుమార్ ఆలయ ప్రాంతంలో దుకాణాలు నిర్వహించుకునేందుకు వేలంలో పాల్గొనే వారు ముందుగా డిపాజిట్ డిపాజిట్ చెల్లించాలని అనంతరం వేలం పాటను నిర్వహిస్తామని ప్రకటిండంతో ఆసక్తి కలిగిన వారు డిపాజిట్ చెల్లించారు. అనంతరం భహిరంగ వేలం నిర్వహించారు. రెండు విభాగాలలో జరిగిన వేలం పాటలో ఒకటవ విభాగంలో శివకుమార్ అనే వ్యక్తి రూ.6.5లక్షలకు దక్కించుకోగా రెండవ విభాగంలో జరిగిన వేలం పాటలో ఎం.రామిరెడ్డి అనే వ్యక్తి రూ. 13.8లక్షలకు దక్కించుకున్నాడు. దీంతో గతంలో కన్న ఆలయానికి రూ.7.80లక్షలు ఆదాయం పెరిగింది. వేలం అనంతరం కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతు హిందూ దేవదాయ ధర్మశాఖ చట్టం 30/87 మేరకు వేలం నిర్వహించామని, వేలం దుకాణాలు(స్థలం) దక్కించుకున్నవారు మూడు సంవత్సరాలు కాలపరిమితి వారికి ఉంటుందని, సంవత్సరం డిపాజిట్ ముందుగా చెల్లించాలని ఆయన తెలిపారు. వేలంలో దుకాణాలు దక్కించుకున్న దేవదాయ ధర్మశాఖ నిభంధనలకు లోబడి ఉండాలని ఆయన తెలిపారు. శ్రీసుంకులాపరమేశ్వరీదేవి ఆలయానికి ఆదాయం పెరగడంతో ఆలయ అభివృద్ధి సలహా సభ్యులు మాట్లాడుతు గతంలో గుడి ఆదాయంతో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఇప్పుడైన సంభంధిత అధికారులు ఆలయ అభివద్ధికి కృషిచేయాలని వారు కోరారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భంధోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ ఇన్స్‌పెక్టర్ హారిచంద్రారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎన్‌ఎంలపై సూపర్‌వైజర్లపై అనుచిత వ్యాఖ్యాలు సరికావు

**- నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు**

**వెలుగోడు, మే 6, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏఎన్‌ఎంలపై, సూపర్వైజర్లపై ఎం ఎల్ హెచ్ పిలు సిహెచ్‌ఓలు అనుచిత వ్యాఖ్యాలు చేయడం తగదని మండలంలోని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాల్లో ఉన్న ఏఎన్‌ఎంలు, సూపర్వైజర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి తన నిరసన తెలిపారు. ఇందులో భాగంగా వెల్పనూరు ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి జహిర్ వలికి మెమోరాండం సమర్పించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీనివాసులు, ఏఎన్‌ఎంలు సుజాత, నాగలక్ష్మిలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం ప్రారంభం



**నంద్యాల టెక్కె, 06 మే, ప్రభాతవార్త:** నంద్యాలలో కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు, క్రీడల వేసవి శిక్షణా శిబిరంను మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. నంద్యాల పట్టణంలోని కేఎన్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మదుసూదన్‌రావు, డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శిక్షణా శిబిరంను తెదేపా రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ దేశంలో ఇన్ని అంశాలలో ఇంత మంది శిక్షకులతో దాదాపు 400మంది బాలబాలికలకు 25సంవత్సరాలుగా ఉచితంగా శిక్షణ ఇచ్చిన ఏకైక సంస్థ కళారాధన సంస్థ అన్నారు. ఈశిక్షణా శిబిరంలో శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్యం, లలిత సంగీతం, వాద్య సంగీతం, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం తదితర అంశాలలో 30మంది కోచ్‌లతో శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మే31వ తేదిన టౌన్‌హాలులో జరిగే ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందని, శిబిరంలో పాల్గొన్న అందరికి ప్రశంసా పత్రం అందజేస్తామని, శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని డాక్టర్ రవికృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఎస్.ప్రసాద్, పత్తి రంగనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా, నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోచ్‌లు, శిక్షణ పొందుతున్న బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు చట్టాలపై అవగాహన సదస్సు



**నందికొట్కూరు, మే 6, ప్రభాతవార్త:** మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాల్టి కార్మికులకు స్థానిక జైకిసాన్ పార్కులో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి శోభారాణి ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులకు చట్టాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కమీషనర్ ఎస్.బేబి చట్టాల గురింఇ వారికి వివరించారు. ఈ కార్యక్రంలో కోర్టు పారా లీగల్ వాలంటీర్ బి.చిన్న నాగరాజు, కెజియాపరి, హాసన్‌మియా, దస్తగిరి, లింగన్నగౌడ్, న్యాయవాది వెంకటరమణ, సోషల్ వర్కర్ డి.శోభారాణి తదితరులు పాల్గొన్నారు..

## డీలర్లు ప్రతి నెల 5వ తేదీలోగా రిపోర్ట్ సబ్మిట్ చేయాలి




**నందికొట్కూరు, మే 6, ప్రభాతవార్త:** డీలర్లు ప్రతి నెల రిపోర్టులను 5వ తేదీలోగా పంపాలని, విత్తనాలు కొనే సమయంలో కంపెనీకి సంభంధించిన వాట్సాప్ సర్టిఫికెట్లు మరియు పెస్ట్సైడ్ కంపెనీలకు సంభంధించిన పీసీలు ఫర్టిలైజర్ కంపెనీలకు సంభంధించిన ఓ ఫార్మ్మాలాను లైసెన్స్‌లో ఇంక్లూడ్ చేసుకొని వ్యాపారం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వై.వి.మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో డీలర్లకు మరియు అగ్రికల్చర్ సిబ్బందికి సమీక్ష మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డీలర్లు సీడ్ లైసెన్స్‌లు రెన్యూవల్ చేసుకునే విధానాన్ని సిడి యాక్టివ్ ఫర్టిలైజర్ యాక్టివ్ మరియు ఇన్సెక్టిసైడ్ యాక్ట్ గురించి డీలర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఏఓ ఆఫీస్ టెక్నికల్ అగ్రికల్చర్ ఆఫీసర్ కె.కళ్యాణ్, ఏడిఏ విజయశేఖర్, ఏఓ పి.షేక్షావలి, డీలర్లు వివిధ మండలాల వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసం శక్తి టీం

**- తల్లిదండ్రులు పనికి వెళ్లినా శక్తిటీం భద్రత కల్పిస్తుంది.**
**- శక్తియాప్ డౌన్‌లోడ్ చేసుకోండి**




**నంద్యాల, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి**

మహిళలు, విద్యార్థినిల భద్రతకోసం శక్తిటీం ఏర్పాటు చేశామని, జిల్లా, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శక్తిటీమ్స్ ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహన కల్ప్రస్తున్నామని టీం సభ్యులు చెబుతున్నారు. నంద్యాల పట్టణంలో మంగళవారం జిల్లా ఎస్పి ఆదేశాలమేరకు రెండు శక్తిటీంలు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా శక్తిటీం సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట మహిళలపై అఘాయిత్యాలు, దాడులు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం మహిళల భద్రత కోసం శక్తిటీమ్‌ను ఏర్పాటుచేసిందన్నారు. విద్యార్థులకు సెలవులు కావడంతో వారి భద్రత కోసం ప్రభుత్వం పలు చర్యలకు శ్రీకారం చుట్టిందన్నారు. వేసవికాలం పిల్లలను ఇంటిలో పెట్టి తల్లిదండ్రులు పనులకు వెళతారన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు అధికంగా సెల్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారన్నారు. పేదలు అధికంగా జీవించే ప్రదేశాల్లో వారికి భద్రత కల్పించేందుకు శక్తిటీం పనిచేస్తుందన్నారు. మహిళలు, విద్యార్థినీలు ఏ సమస్య వచ్చినా శక్తిటీంనకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు శక్తిటీం యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. సమస్య వచ్చినపుడు ధైర్యంగా శక్తిటీంనకు సమాచారం ఇవ్వాలని కోరారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు ఉంటే ముందస్తుగా తెలియజేయాలని కోరారు. నంద్యాల శక్తిటీం, నంద్యాల సబ్‌డివిజన్ శక్తిటీంలు ర్యాలీలో పాల్గొన్నాయి.

## 22 ఏళ్లకు అపూర్వ కలయిక ... పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తుగ్గలి, మే 6, ప్రభాతవార్త:** తుగ్గలి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 2002-03 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 22 సంవత్సరాల తరువాత అపూర్వ కలయితో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఉద్యోగ రిత్యా, వ్యాపారాలలో ఎక్కడెక్కడో స్థిరపడిన వారంత కలుసుకోవడంతో వారి ఆనందానికి అంతులేకుండా పోయింది. చదువులమ్మ చెట్టు నీడలో చేరి గత అనుభవాలు నెమరు వేసుకుంటు వారి జీవనస్థితిగతులను పంచ్చుకొని రోజంతా అనందంగా గడిపారు, అలనాటి గురువులు రామయ్య, శ్రీరాములు, జాకీర్, ఉస్మాన్‌బాష, శ్రీనువాసులు, కరుణకుమారి, సుధా, పరిమళ, ఓబులేషు, పూర్వపు విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు 22 ఏళ్ళ తరువాత తమను గుర్తుపెట్టుకొని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పిలువడం చాలా సంతోషంగా ఉందని మీరు ఏఏ హోదాలో ఉన్న ఆయురాగ్యోలతో సుఖసంతోషాలతో ఉండాలని వారి శిష్యులను ఆశీర్వదించారు. పూర్వ విద్యార్థులు తమకుఉ విద్యాబుద్దులు నేర్పడంతోనే మేము వివిధ స్థాయిలలో స్థిరపడ్డామని వారు గురువులకు దుశ్శాలువలు కప్పి పూలమాలలతో సత్కరించి పాధాభివందనలు చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు బ్రహ్మయ్య, రాజు, చాంద్‌బాష, జిలాన్, రాము, మహామ్మద్‌రఫీ, మాబాష, రాంబాబు, రంగస్వామిఇ, తిఇప్పన్న, దాసన్న, శ్రీరాములు, రంగయ్య, బాలకృష్ణ, నాగన్న, అనురాధ, వీరభద్రమ్మ, నీలావతి, మస్తాన్, మాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్లే బొలెరో పికప్ వాహనాలు నిషేధం..!

: భక్తుల ప్రాణాలు కాపాడాలన్నదే పోలీసుల లక్ష్యం
: ఐచర్ లారీలు, ఆటో, బొలెరో పికప్ వాహనాలలో వెళ్లితే కేసులు నమోదు
: ఘాట్‌రోడ్డులో పరిమితికి మంచి భక్తాదులు వెళ్లితే వాహనాలకు జరీమాన
: పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో కేసులు నమోదు చేస్తాం
: ఆత్మకూరు అర్బన్ సిఐ రాము





**ఆత్మకూరు,మే06,ప్రభాతవార్త:** దేశంలోనే శైవక్షేత్రమైన శ్రీశైల మల్లికార్జున బ్రహ్మరాంభికదేవి ఆశీస్సుల కోసం కుటుంబ సమేతంగా బొలెరో పికప్ వాహనాల ద్వారా వెళ్లే భక్తులకు ఆత్మకూరు పోలీసులు నిబందనలు మించి వాహనాలలో ప్రయాణిస్తే కేసులు నమోదు చేయక తప్పదని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము తెలిపారు. ఇటివలే కాలంలో శ్రీశైలం దైవదర్శనం చేసుకోని తిరిగి తమ గమ్యస్థానానికి చేరుకుంటున్న నేపధ్యంలో ఆత్మకూరు నల్లమల అటవీ ప్రాంతంలోని పెద్దఎత్తున్న ఘోర రోడ్డు ప్రమాదం జరిగి బొలెరో పికప్ వాహనంలో ప్రయాణిస్తున్న 5మంది భక్తులు మృతి చెందడంతో ఈ విషయాని దృష్టిలో ఉంచుకోని ఆత్మకూరు అర్బన్ సరి ౖల్ పరిధిలో ఐచర్ వాహనాలు, ఆటోలు, పికప్ బొలెరో వాహనాలను నిషేదించడం జరిగిదంటూ ఆత్మకూరు అర్బన్ సిఐ రాము వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపధ్యంలోనే గత మూడు రోజుల నుంచి ఆత్మకూరు ప్రాంతంలో బొలెరో పికప్ వాహనాలలో వెళ్లే భక్తులను శ్రీశైలం పరిమితికి మంచి వెల్లకూడదంటూ అవగాహన కల్పించి ప్రమాదాలు నివారించే విదంగా ప్రజలు పోలీసులకు సహకరించాలంటూ సూచించారు. కర్నాటక రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బొలెరో పికప్ వాహనాలలో వస్తున్న భక్తులను ఆత్మకూరులో నుంచి తిరగి ఆర్‌టిసి బస్సుల ద్వారా వెళ్లాలని అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా ఆత్మకూరు నుంచి ప్రయాణం సాగే ఘాట్‌రోడ్డులో డ్రైవర్ల నిర్లక్ష్యానికి ప్రాణాలు పోతున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి సంఘటన ఈ ప్రాంతంలో జరగకూడదనే ఉద్దేశంతో పోలీసు ఉన్నతాధి కారుల ఆదేశాలతో బొలెరో పికప్ వాహనాలు, ఐచర్ వాహనాలు వీటిపై కేసులు నమోదు చేస్తున్నామని మీడియాకు తెలియజేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు రోడ్డు ప్రమాదాలను నివారించే విదంగా పోలీసులు తెలిపిన నిబందనలను దృష్టిలో ఉంచుకోని శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్లాలని తెలిపారు. ఆర్‌టిసి బస్సు, తుపాన్, కార్లు అలాంటి వాహనాలలో ప్రయాణం చేసుకోవచ్చని తెలియజేశారు. నిబందనలకు విరుద్దంగా ప్రయాణం చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేయక తపదని హెచ్చరించారు. నల్లమల ఘాట్ రోడ్డులో ప్రమాదాలు నివారించే విదంగా పోలీసులు, బొలెరో పికప్ వాహనాలలో వెళ్లే భక్తుల ప్రాణాలను కాపాడే దిశగాపోలీసు సేవలు అందించడంతో పలువురు ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపధ్యంలోనే ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో బొలెరో పికప్ వాహనాలలో ఇతర వాహనాలలో శ్రీశైలం వెళ్లే భక్తులకు అన్ని విదాలుగా పోలీసు సేవలు అందించే విదంగా ముందుకు వెళ్తున్నారు. ఆత్మకూరు ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, సిఐ రాము వాహనాల తనీఖీలు నిర్వహించి రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

# నాటుసారా నిర్మూలనకు సహకరించండి ఎక్సైజ్ సూపరింటెండెంట్

## వ్యాపారులతో సమావేశం నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు

**నందికొట్కూరుటౌన్, మే 6, ప్రభాతవార్త :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నాటుసారా నిర్మూలనకు కిరాణా వ్యాపారులు సహకరించాలని కోరుతూ మంగళవారం స్థానిక అల్వాల వారి కళ్యాణ మండపంలో ఎక్సైజ్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాముడు మాట్లాడుతూ నాటుసారా తయారీకి ప్రధాన వనరు బెల్లం అన్నారు. నాటుసారా తయారీదారులకు బెల్లం చేరకుండా ఉండేందుకు తమకు ప్రతి వ్యాపారీ సహకరించాలన్నారు. బెల్లం అమ్మకాల్లో పట్టణ వ్యాపారులు నియంత్రణ పాటించాలన్నారు. స్థానికంగా ఉండే వ్యాపారులకు పట్టణంలోని వ్యక్తులు పరిచయమేనన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు, ఇది వరకే నాటుసారా తయారు చేసే వ్యక్తులు ఎవరైనా దుకాణాల వద్దకు వచ్చి అధిక మొత్తంలో బెల్లం కావాలని అడిగితే అలాంటి వారికి బెల్లం విక్రయించవద్దన్నారు. ఒక వ్యక్తికి పది కిలోలకు పైగా బెల్లం విక్రయించరాదని, అదే విధంగా నూరు కెజిలకు మించి బెల్లం స్టాక్ చేయరాదన్నారు. నిబంధనల మేరకు వ్యాపారులు తమకు సహకరించాలని కోరారు. నందికొట్కూరు పట్టణంలోని నీలిషికారి పేటలో, బ్రాహ్మణకొట్కూరు పోలీసుస్టేషన్ పరిధిలోని కోళ్లబావాపురం గ్రామంలో నాటుసారా అధికంగా తయారు చేస్తున్నారన్నారు. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల అదేశాల మేరకు అయా ప్రాంతాల్లో నాటుసారా నిర్మూలనకు తాము చర్యలు తీసుకుంటున్నామని, నాటు సారా వల్లే కలిగే అనర్థాలను నవోదయం 2.0 కార్యక్రమం వల్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు, ఎస్ఐలు జప్రుఎల్లాహ్, భాష్యం శ్రీనివాసులు, కిరాణా హోల్‌సేల్ వ్యాపారులు సతీష్ కుమార్, నగేష్ ప్రసాద్, వజీర్ బాష తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సవితను కలిసిన కురువ సంఘం నాయకులు



**ఆదోని అర్బన్,మే 6,ప్రభాతవార్త** బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆదోని మీదుగా ఎమ్మిగనూరుకు వెళ్తుండగా కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప విజ్ఞప్తి మేరకు ఆయన కార్యాలయానికి వెళ్లారు. దేవేంద్రప్ప కార్యాలయానికి విచ్చేసిన మంత్రి సవితకు దేవేంద్రప్పతో పాటు టిడిపి నాయకులు రఘు,కురువ సంఘం నాయకులు ఘనస్వాగతం పలికి శాలువా,పూలమాలతో సన్మానించారు. ఆదోని నియోజకవర్గ సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కులం కోసం సేవ చేస్తూ రాజకీయంగా ప్రజలకు సేవ చేయాలని టిడిపి నాయకులు రఘుకు మంత్రి సూచించారు.

# యువత క్రీడల్లో రాణించాలి

- వన్‌టౌన్ సీఐ శ్రీరామ్
- కబడ్డీ సమ్మర్ కోచింగ్ క్యాంపును ప్రారంభించిన సీఐ



**ఆదోనిలీగల్, మే06, ప్రభాతవార్త;** యువత క్రీడల్లో రాణించాలని ఆదోని వన్ టౌన్ సీఐ శ్రీరామ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆదోని ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కబడ్డీ సమ్మర్ కోచింగ్ క్యాంపును సీఐ చేతులమీదుగా ప్రారంభిచారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయన్నారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఫిలిప్స్ కబడ్డీ టీం సీనియర్, జూనియర్ ప్లేయర్స్, కోచ్ అమర్ ప్రకాష్, దుబ్బా, నాగరాజు, ఎల్లప్ప, పరిష, చిన్న, సుమహారతి, శృతి వరలక్ష్మి, శ్రావణి, గోఇందు, రామంజి, గోపి, సురేంద్ర, కిరణ్‌కుమార్, శివ, కళ్యాణ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరమ పవిత్ర పతివ్రతా మూర్తి సీతామాత..

- మాళిగి పావని విశ్వహిందూ పరిషత్ జిల్లా మాతృశక్తి కో కన్వీనర్



**కర్నూలు విద్య, మే 6, ప్రభాతవార్తః** విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో మంగళవారం ఉల్చాల వై రోడ్డు జంక్షన్ వద్ద గల వాసవినగర్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సీతానవమి సందర్భంగా సీతారాముల పూజా కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ సహ సత్సంగ కన్వీనర్ కృష్ణ పరమాత్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ముఖ్యవక్తగా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి జిల్లా కో కన్వీనర్ పావని మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించి నభారతీయ జీవన గ్రంథం శ్రీమద్రామాయణం ఆ రామాయణంలో సామాన్య మానవ జీవనం ఆదర్శవంతంగా ఎలా ఉండాలో నేర్పించిందని భార్యభర్తల అనుబంధం ఎలా ఉండాలో సుస్పష్టంగా రామాయణ మహాగ్రంథం తెలియజేసిందన్నారు. మహా పతివ్రత అయిన సీత తన జీవితాన్ని మొత్తం శ్రీరామునికి అంకితం చేసిందని చిన్నప్పుడే అప్రతిహత శక్తివంతురాలై శివధనస్సును వంటి చేత్తో కదిలించిన ఆమె అంతే అణుకువతో శ్రీరాముని భార్యగా జీవనాన్ని కొనసాగించింది. 14 సంవత్సరాలు వనవాసం అనుభవించడానికి సిద్ధపడిన రామునితో పాటు వనవాసానికి తాను వస్తానని అనగా సీత నువ్వు రాజపుత్రికవు సుకుమారివి నారచీరలు ధరించి అడవిలో కందమాలాలు తింటూ కాలినడకన ప్రయాణిస్తు జీవించాలని అందువల్ల నీవు అయోద్యలోనే నివసించమన్న శ్రీరాముని సీతాదేవి ప్రభూ భర్త ఎక్కడో భార్యకు అక్కడే స్వర్గం రాజప్రసాదం అన్నమాటతో తన పాతివ్రత్యాన్ని ప్రదర్శించిందని నేటి హిందూ మహిళలు కూడ భర్త కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సంసారాన్ని, పిల్లలను వృద్ధిలోకి తేవాలన్న సందేశం రామాయణంలోని సీతామాత ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో శారదా, హేమలత, ఇతర మాతృమూర్తులు పాల్గొన్నారు.

# ఈనెల 31లోపు అర్హులైన లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోండి

: నంద్యాల జిల్లా ప్రత్యేకాధికారిణి తులసిదేవి



**ఆత్మకూరు,మే06,ప్రభాతవార్త:** ఇళ్లులేని నిరుపేదలకు ఎన్‌డిఏ ప్రభుత్వంలో మంజూరైన ఇంటి నిర్మాణ పనులను ఈనెల 31వతేదిలోపు పూర్తి చేసుకోవాలని నంద్యాల జిల్లా ప్రత్యేకాధికారిణి తులసిదేవి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, హౌసింగ్‌ఏఈ ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర యంలో ఇంటింటికి తిరగి అర్హులైన లబ్దిదారులతో పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నంద్యాల జిల్లా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులను గుర్తించి ఇళ్లులేని నిరుపేదలకు సొంతింటి కళ నేరవేర్చే విదంగా ఎన్‌డిఏ ప్రభుత్వం ముందుకు వెళ్తొందన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలోని అర్హులైన లబ్దిదారులు ఈనెల చివరిలోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణ దశలో ఉన్న లబ్దిదారులు ఎస్సీ, బిసిలకు రూ.50వేలు, ఎస్టీ రూ.75వేలు, పివిటిజిలకు రూ.1లక్ష అదనపు ఆర్థిక సహయాం క్రింద తమ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఇళ్లు లేని లబ్దిదారులను గుర్తించి త్వరలోనే ఇళ్ళను మంజూరు చేసే దిశగా జిల్లా ఉన్నతాధికారులతో నివేదికలు అందిస్తామని తెలియజేశారు. వీరి వెంటా వర్క్ఇన్‌స్పెక్టర్లు నాయక్, సుబ్బలక్షమ్మ, సచివాలయ వార్డు కమ్యూనిటిస్ సెక్రటరిలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా..

- ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి



**హాలహర్వి, మే06, ప్రభాతవార్త,** కార్యకర్తలకు అండగా ఉంటామని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గూళ్యం గ్రామంలో శ్రీ చిన్నూరేశ్వ, మారేబీర లింగేశ్వరస్వాముల ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వాముల వారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయన కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబతారన్నారు. పార్టీ అభివృద్ధి కోసం, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని, అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ, వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు వీరేశప్ప, కుమార్, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ఒక ప్రాణం నిలబెట్టండి




**నందికొట్కూరు,మే 6,ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఒక ప్రాణం నిలబెట్టి ప్రాణ దాతలుగా నిలవాలని పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమారెడ్డి అన్నారు. మంగళవారం స్తానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో ఏపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టిక్కర్లను సి.ఐ. ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు వి.రఘురాంమూర్తి విడుదల చేశారు.అనంతరం సి.ఐ.మాట్లాడుతు రక్తదానం అవశ్యకతను గురించి వివరించారు. ఆటో డ్రైవర్లు వాహానాలను నడిపే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రైవింగ్‌లో మెలకువలు తప్పని సరిగా పాటించాలన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో ప్రజలకు,వాహానదారులకు అవగాహాన కల్పించేందుకు స్టిక్కర్లను అతికించడం హార్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగేంద్ర, నాగేశ్వర్‌రావు,నాగరాజు, మాలిక్,మధు,శివ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



**పత్తికొండ,మే 6,ప్రభాతవార్త:** రాష్ట్ర బిసి సంక్షేమశాఖ సునీతమ్మను టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ఎమ్మిగనూరు నుండి అనంతపురం వెళుతున్న మంత్రిని పత్తికొండ హైవే వద్ద మంత్రికి బత్తిని లోక్‌నాథ్,నక్క రవి, బ్రహ్మయ్య ఘనస్వాగతం పలికారు. రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కురవ సామాజిక వర్గానికి చెందిన మంత్రిగా మీరు ఉండడం గర్వంగా ఉందని వారు తెలిపారు. బీసీలకు మంత్రిగ మీరు అండగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సోమలింగడదు, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా సీతారాముల కళ్యాణము



**కోవెలకుంట్ల,మే 6,ప్రభాతవార్త** పట్టణంలోని కన్యాకాపరమేశ్వరీ అలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణము నిర్వహించారు. కోవెలకుంట్ల పట్టణంలోని కన్యకా పరమేశ్వరీ అలయంగతమూడు రోజుల నుండి వజ్రోత్సవ వేడుకలు అర్యవైశ్య సంఘం అద్యక్షులు పెండేకంటి సుబ్రమణ్యము అర్యవైశ్య యువజన సంఘం అద్యక్షులు కర్నాటి అబిలాస్ సార్థ్యములో నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా మంగళవారము అయలంలో అబిలాస్ నేతృత్వంలో సీతారాముల కళ్యాణము కనులపండుగా నిర్వహించారు. రాములవారి కళ్యాణానికివరుడి నుండి కర్నాటిసుబ్బరాయుడుగుప్తా, మరియు శ్రీమతి ఉస్మాంజలి మరియు వధువు తరుపు నుండి బైసాని రవికుమారు దంపతులు పాల్గొన్నారు. రాముల వారి కళ్యాణముఅత్యంత వైభవముగా చేపట్టారు.సాయంత్రము పెండేకంటి సుబ్రమణ్యము అద్వర్యలో గ్రామోత్సవ వేడుకలు మరియు 50మంది అర్యవైశ్యమహిళలకు మహిళా మండలి వారిచే ఒరిబియం కార్యక్రమము నిర్వహించారు. అలాగే వెల్లాల సతీస్ స్వామి అద్వర్యంలో సహస్ర చండాఈ హోమం వైభవముగా నిర్వహించారు. ఈకార్యక్రమాల్లోఅర్యవైశ్య సంఘం సభ్యుల మరియు అర్యవైశ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు

# అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను సాధించాలి

- జిల్లా యువజనసంక్షేమశాఖ అధికారి డా.కె.వేణుగోపాల్



**నంద్యాల, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి** యువత ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను సాధించాలని జిల్లా యువజనసంక్షేమ శాఖ అధికారి డా.కె.వేణుగోపాల్ సూచించారు. జిల్లా యువజనసంక్షేమశాఖ, జిల్లా ఉపాధికల్పనాశాఖ వారి ఆధ్వర్యంలో మహానందిలోని వ్యవసాయకళాశాలలో మంగళవారం వ్యక్తిత్వవికాసం, ఉద్యోగఅవకాశాలపై అవగాహనసదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల ద్వారా సమాజంలో అవసరమైన వారికి సేవ చేయడానికి విశేష అవకాశాలుంటాయని, అవకాశాలను అందిపుచ్చుకుని లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. డైరెక్టర్ కృష్ణ సందీప్‌ఐఎఎస్ అకాడమీ హైదరాబాద్ వారు మాట్లాడుతూ యుపిఎస్‌సి నిర్వహించే పరీక్షావిధానం, ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలపై అవగాహన కల్పించారు. విషయనిపుణుడు భవానిశంకర్ యుపిఎస్‌సిపరీక్షలో ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో, ఉదాహరణలతో వివరించారు. సిఇఒ విశ్వనాత్ మాట్లాడుతూ తమ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి క్రింద కార్యక్రమాలను నిర్వహించామన్నారు. భవిష్యత్తులో యుపిఎస్‌సి పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు కావలసిన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారి సంస్థ తరపున కాంపిటీటివ్ బుక్స్‌ను కళాశాల గ్రంథాలయంనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధికల్పనాధికారి సోమశివారెడ్డి, వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ విజయభాస్కర్, సెట్కూరు సూపరిండెంట్ శా ్యంబాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదోని అభివృద్ధికి సహకరించండి.

: మంత్రి సవితని కోరిన టిడిపి సీనియర్ నాయకుడు అరికల్ రామకృష్ణ.



**ఆదోని మే 6 ప్రభాతవార్త :** ఆదోని అభివృద్ధికి సహకరించాలని బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవితను టిడిపి సీనియర్ నాయకుడు రామకృష్ణ కోరారు మంగళవారం రామకృష్ణ స్వగృహం నందు కురువ కార్పొరేషన్ చైర్మన్ మానవి దేవేంద్రప్ప టిడిపి నాయకులు మంత్రితో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోనిలో టిడిపి క్యాడర్ గురించి మరియు మెడికల్ కాలేజీ గురుకులలో అధిక గదులను నిర్మించాలని ఆమె దృష్టికి తీసుకెళ్లారు దానికి ఆమె సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు చూస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సుంకుల పరమేశ్వరి అమ్మవారి దేవరలో ఎమ్మెల్యే గౌరు దంపతులు

- సుంకుల పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన గౌరు దంపతులు



**గడివేముల, మే06, ప్రభాతవార్త;** మండలంలోని బూజునూరు గ్రామంలో శ్రీ సుంకల పరమేశ్వరి అమ్మఆరి దేవర సందర్భంగా బూజునూరు గ్రామస్తులు, నాయకుల ఆహ్వానం మేరకు మంగళవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి దంపతులు గ్రామంలో పర్యటించారు. సుంకుల పరమేశ్వరి అమ్మవారి దేవరలో పాల్గొన్నారు. శ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఊరుదేవర తిరునాళ్ల మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి పాల్గొనడం సంతోషంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పంట రామచంద్రారెడ్డి, యువ నాయకులు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, పంట వంశీధర్‌రెడ్డి, పంట మద్దిలేటిరెడ్డి, కొత్తబోయిన మల్లికార్జున, బూజునూరు ఐటీడీపీ ఇన్‌చార్జి జంగిటి మల్లికార్జున, మండలంలోని వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం

**కొత్తపల్లె, మే 6, ప్రభాతవార్తః** భవిష్యత్తు తరాలకు రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయమే పరిష్కారమార్గమని వ్యవసాయ విస్తరణాధికారి నాగశ్రీ ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ ట్రైనీ సయ్యద్ బాషాలు అన్నారు. మంగళవారం మండలంలోని గువ్వలకుంట గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, వార్షిక ప్రణాళికపై గ్రామసభ నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగుచేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పండించవచ్చన్నారు. అదేవిధంగా గ్రామంలో పొదుపు సంఘాల మహిళలకు ఇంటి అవరణలో కిచెన్ గార్డెన్ పెంపకంపై అవగాహన కల్పించామన్నారు. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించామన్నారు. గ్రామంలో ప్రకృతి సేద్యం అచరించే కుమ్మరి సంజీవరాయుడు అనే రైతుకు సన్మానం చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వీఏఏ జహిద్, వెలుగు సిసి రమణ, యూనిట్ ఇంచార్జీలు సరస్వతమ్మ, ప్రకృతి సేద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

